క్లుప్తంగా

రైతులకు అవగాహన

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని కిష్టాపురంలో శుక్రవారం మనికిండి అగ్రో టెక్ ఆధ్వర్యంలో పంటలకు సోకే తెగుళ్లు, వివిధర రకాల సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మనికిండి అగ్రోటెక్ తెలంగాణ ఆర్ఎం కేవీ రమణారెడ్డి మాట్లాడుతూ మందులను వాడటం వలన కలిగే ఉపయోగాలు, పంటలకు వచ్చు రోగాలు, నివారణ పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరిచారు. ఈ కార్యక్రమంలో టీఎం రాజు, ఫీల్డ్ సూపర్‌వైజర్ మచ్చ వెంకన్న, డీలర్ రవి, బుచ్చిరాములు, శివ పాల్గొన్నారు.

పీఎన్ఎం మాజీ కళాకారుడు రాంబాబు మృతి


రాంబాబు (ఫైల్)

మిర్యాలగూడ : పట్టణానికి చెందిన ప్రజానాట్యమండలి మాజీ కళాకారుడు, సినీ నిర్మాత, వ్యాపారవేత్త పాలిశెట్టి రాంబాబు(58) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. కొన్ని రోజులుగా ఆయన దీర్ఘకాలిక వ్యాదులతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. రాంబాబు సీపీఐఎం అనుబంధ సంస్థ అయిన ప్రజానాట్యమండలిలో పనిచేశారు. అనేక ప్రదర్శనలో ఆటలు, పాటలు పాడి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. సినీ నిర్మాతగా గోడ మీద పిల్లి సినిమాకు నిర్మాతగా పనిచేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో రాణించారు. శనివారం రాంబాబు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. ఆయన మృతిపై మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు పరుశురాములు, నాయకులు గుంటోజు వీరాచారి, డబ్బికార్ వీరోజీ సంతాపం ప్రకటించారు.

జాతరలు తెలంగాణ సంస్కృతికి నిదర్శనం


పెద్దవూర : చింతపల్లిలో ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ కృష్ణారెడ్డి

పెద్దవూర : జాతరలు తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో దున్న ఇద్దాస్ ఆరాధనోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత శాస్త్ర, సాంకేతిక యుగంలో వ్యవసాయంలో వస్తున్న మార్పులతో పశుసంపదకు అవరోధం ఏర్పడిందన్నారు. పశు సంపదను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. ఉమ్మడి జిల్లా నుంచి న్యూ కెటగిరీ విభాగంలో నిర్వహించిన ఎద్దుల బండ లాగుడు పోటీల్లో ఎనిమిది జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఓ జటావత్ రాంకుమార్, మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, ఎంపీటీసీ జటావత్ జ్యోతికృష్ణ, నాయకులు సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంసాని కొండల్‌యాదవ్ పాల్గొన్నారు.

యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి

రామగిరి(నల్లగొండ): సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పానగల్లు ఛాయా సోమేశ్వరాలయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా పానగల్లు పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలను మంత్రి దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఛాయా సోమేశ్వరాలయం మహత్యం తెలుసుకునేందుకు అనేక మంది దేశ విదేశాల ఆర్కియాలజిస్టులు పరిశోధనలు చేశారన్నారు. ఈ నెల 11వ తేదీన భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నామన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి కోలాటం వేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనంతరెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నల్లగొండటౌన్: వైఎంసీఏ ఆధ్వర్యంలో క్లాక్ టవర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో పాదచారులకు, వాహనదారులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఎండలు పెరుగుతున్నందున మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ బాప్టిసు చర్చి అధ్యక్షుడు టీఎస్ క్రిస్టోఫర్, ఆలిండియా పొలిటికల్ సెక్రటరీ పసల శౌరయ్య, ప్రిన్స్ బేకరి యజమాని, చలివేంద్రం దాత ఎ.జయపాల్ నాడర్, టీఎస్.విలియమ్స్, ఫ్రాన్సిస్ మారడోనా, టి.ఎలిషా, ఎ.ఆశయ, బెట్టి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారజామునుంచే శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. స్వామి వారి దర్శనం కోసం ఆలయాల్లో బారులుదీరారు. శివనామస్మరణ చేస్తూ స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు.

- సాక్షి,నెట్‌వర్క్


మిర్యాలగూడ : యాద్గార్‌పల్లిలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


అడవిదేవులపల్లి : బొద్దమ దేవాలయంలో బారులుదీరిన భక్తులు


మిర్యాలగూడ : వాడపల్లిలోని శ్రీమీనాక్షి అగస్త్యేశ్వరస్వామిని దర్శించుకుంటున్న మండలి చైర్మన్ గుత్తా, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు


మిర్యాలగూడ : స్వామివారి దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


తిరుమలగిరి : మల్లప్పాయ శివాలయంలో బారులుదీరిన భక్తులు


మిర్యాలగూడ టౌన్ : శివాలయంలో పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్ దంపతులు


హాలియా : పేరూర్ శివాలయంలో మాజీ మంత్రి జానారెడ్డి సతీమణి సుమతి పూజలు


త్రిపురారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


వేములపల్లి : ఆమనగల్లు శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో..


కొండమల్లేపల్లి : శ్రీ సీతారామచంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్


దేవరకొండ : మార్కండేయ స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


మిర్యాలగూడ టౌన్ : ఉమామహేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సందడి


పెద్దవూర : బట్టుగూడెంలో శివుడికి అభిషేకం చేస్తున్న ఎన్‌ఆర్‌ఐ రవీందర్‌రెడ్డి దంపతులు


హాలియా : పేరూర్ శివాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్


డిండి: పూజలు చేస్తున్న భక్తులు


పెద్దఅడిశర్లపల్లి : శివపార్వతుల కల్యాణోత్సవంలో జెడ్పీటీసీ శోభారాణిపిచ్చిరెడ్డి

ధ్వజ స్తంభ నిర్మాణానికి రూ.3లక్షల విరాళం

గుర్రంపోడు : మండలకేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభం శిథిలమైన విషయం పలురువు మంత్రి దృష్టికి తేగా రూ.3లక్షల విరాళం ప్రకటించారు.అక్కడిక్కడే మంత్రి రూ.లక్షల దేవస్థానం చైర్మన్ జాల పెద సత్తయ్యకు అందజేశారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం


సాయిరాథోడ్, చందంపేట


రమేశ్, నేరెడుగొమ్ము

చందంపేట : నేరెడుగొమ్ము, చందంపేట మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా వాంకుడావత్ రమేశ్, రమావత్‌సాయి రాథోడ్‌లను నియమించారు. శుక్రవారం వారికి ఎమ్మెల్యే బాలునాయక్ నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి చందంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీచందునాయక్, జెడ్పీటీసీ బుజ్జిలచ్చిరాంనాయక్, కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కనగల్ : మండల పరిధిలోని జి.యడవల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కనగల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరం, యోగా, కెరియర్ గైడెన్స్, గ్రామంలో ప్రభుత్వ కొలువులు సాధించిన వారికి సన్మానంతోపాటు ఉమెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ గవర్నర్ సీహెచ్ వి శివప్రసాద్, జిల్లా లయన్స్ క్లబ్ పెద్దలు గడ్డం అనూప్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, సెక్రెటరీ నీలకంఠం శేఖర్, సుధాకర్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతుంది


శివపార్వతుల విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి వెంకట్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి

మిర్యాలగూడ : తెలంగాణలో కేసీఆర్ నియంతృత్వ పాలనను సాగనంపి ప్రజాపాలన కొనసాగిస్తున్నామని ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అరు గ్యారంటీలను అమలు చేయడంతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నల్లగొండ ఎంపీగా కుందూరు రఘువీర్‌రెడ్డిని ఏఐసీసీ ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేయడంతోపాటు దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపేందుకు ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలన్నారు. శివరాత్రి రోజునే రఘువీర్‌రెడ్డికి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంపై ఆ శివుడే ఆజ్ఞాపించాడని, గెలుపు తథ్యమని పేర్కొన్నారు. అంతకుముందు తడకమళ్ల క్రాస్ రోడ్డు వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. ఆయన వెంట ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, అర్జున్, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట : మండలంలో మౌలిక సదుపాయాల కల్పనే తన లక్ష్యమని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖానాతో పాటు నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే బొల్లారం గ్రామంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కంబాలపల్లి, పొగిళ్ల లిఫ్టు పనులు పూర్తయితే సుమారు పది వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరచర్ల మునిస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటిని వసతిని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు పార్వతీచందునాయక్, జాన్‌యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, జెడ్పీటీసీ బుజ్జిలచ్చిరాం నాయక్, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, కొండ్ర శ్రీశైలంయాదవ్, ముత్యాల చంద్రశేఖర్, ముక్కమల వెంకటయ్య, బిక్కునాయక్, గన్నెబోయిన మల్లేశ్, బుచ్చయ్య, సత్యనారాయణ, శ్రీకాంత్, మధు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

దేవరకొండ : మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని ప్రభుత్వ మహిళా గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం అన్ని రంగాల్లో మహిళలు నిర్ణయాత్మక పాత్ర పోషించేలా వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందిని ఆయన సన్మానించారు. అనంతరం వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చందంపేట ఎంపీపీ పార్వతీ, జెడ్పీటీసీ బుజ్జి, ఆలంపల్లి నర్సింహ్మా, దూదిపాళ్ల వేణుధర్‌రెడ్డి, కొండ్ర శ్రీశైలం యాదవ్, సిరాజ్‌ఖాన్, జూలూరి ధనలక్ష్మి, కొర్ర రాంసింగ్, కొర్ర గౌతమి, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హాలియా : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని హాలియా సీఐ జనార్దన్ గౌడ్, ఎస్ఐ సతీష్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం హాలియా పోలీస్‌స్టేషన్‌లోని మహిళా పోలీస్ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ ఆధ్వర్యంలో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, హెల్త్ అసిస్టెంట్ గీతను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆవుల పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు షేక్ జలీల్, సిద్ధార్థరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తేనే గుర్తింపు

మిర్యాలగూడ టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి అన్నారు. శుక్రవారం పట్టణంలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు అనంతరం వివిధ రంగాల్లో సేవలను అందిస్తున్న మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్, షీటీం ఏఎస్ఐ తబిత, కౌన్సిలర్ నాగలక్ష్మి, జనయేత్రి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివలీల, తాజ్‌బాబా, హైమద్, అమీర్‌అలీ, సందీప్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, చరణ్, షాహీర్ పాల్గొన్నారు.


దేవరకొండ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్


మిర్యాలగూడ అర్బన్: కేఎల్ఎన్ కళాశాలలో కేక్ కట్ చేస్తున్న మహిళా వైద్యులు

వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో..

పట్టణంలోని వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్, వనిత క్లబ్, వనిత కుసుమా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా పీఆర్‌ఓ రాయపూడి భవాని, రీజియన్ చైర్‌పర్సన్ పద్మావతి, జోన్ చైర్ పర్సన్ కొప్పు రావూరి రమాదేవి, పద్మావతి, అనితలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : అంతర్జాతీయ దినోత్సవాన్ని పట్టణంలో వివిద సంఘాల, పలు పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద ఏఐఎఫ్‌డీడబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం వస్కుల సైదమ్మ, రామాంజీ జ్యోతి, చంద్రకళ, లింగమ్మ, విశాలాంధ్ర, సుకన్య, స్వర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే రిలయన్స్ డిజిటల్స్‌లో మహిళా సిబ్బందికి ఫ్యాషన్ షో పోటీలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీదేవి, శైలజ, రోజ, సంఘీత, మొబీనా, సుమ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం మహిళ కార్యదర్శి కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా వైద్యులు సరిత, రజిత, స్పందనలు కేక్ కట్ చేశారు. వారి వెంట పరమేశ్వరి, కళాశాల కరస్పాండెంట్ కిరణ్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, కల్పన పాల్గొన్నారు.

త్రిపురారం : మహిళ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఎదుట తెలంగాణ ఇండిపెండెంట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల అధికారులు, ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనుముల పాండమ్మ, ఎంపీడీఓ సత్యప్రభ, తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఆర్‌ఐ ఝాన్సీ, ఎంపీటీసీ చిలుముల బుచ్చమ్మ పలువురు మహిళలకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

కొండమల్లేపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిశీలన నిమిత్తం శుక్రవారం విధుల్లో పాల్గొన్న తహసీల్దార్ దివ్యారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సంగీతారెడ్డి, సర్వేయర్ స్వప్నలను కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శ్యాంసుందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌యాదవ్, రికార్డు అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మహిళలు శక్తి స్వరూపాలులాంటి వారు అని మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములునాయక్, హెడ్ కానిస్టేబుల్ గౌరీ శంకర్‌లు పాల్గొన్నారు.


హాలియా : మహిళా పోలీసులను సన్మానిస్తున్న సీఐ జనార్దన్ గౌడ్, ఎస్ఐ సతీష్‌రెడ్డి


త్రిపురారం : మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులను సన్మానిస్తున్న సభ్యులు


మిర్యాలగూడ టౌన్ : రూరల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులను సన్మానిస్తున్న సీఐ